www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -75 సోమవారం 29 జూన్ 2026ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఎస్ఎల్ బీసీ - డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

### - మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం

నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్

రూ.1,306 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన

కనగల్ మండలంలో పైలాన్ ఆవిష్కరణ



**నల్లగొండ,(ప్రజావినికిడి): జూన్ 28:** 'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్బీసీ-డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్‌లో రూ. 1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో మిగతా2లో...


## ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

- బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిగికట్టుగా ఎదుర్కొంటున్నాం
- భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్:'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,జూన్ 28(ప్రజావినికిడి):** పశ్చిమాసియా సంక్షభంతో ఎదురైన ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన దక్కిందని ప్రధాని మోడీ అన్నారు. ఒక ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను, విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆచరణలో పెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. తన పిలుపులకు కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళు తగ్గించాలని, ఇంధన మిగతా2లో...

## హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం



**హైదరాబాద్,(ప్రజావినికిడి): జూన్ 28:**సౌదీ అరేబియాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దేశంలోని ప్రముఖ తీరప్రాంత పారిశ్రామిక నగరం 'రాస్ తానూరా' సమీపంలో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో 14 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాదానికి గురైన సదరు మిగతా2లో...

## తెలంగాణలోనూ వస్తాం

- పార్టీ కార్యాలయాలు.. భవిష్యత్ తరాల కేంద్రాలు: బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ● శంషాబాద్‌లో బీజేపీ జిల్లా రూరల్ కార్యాలయం ప్రారంభం ● మరో ఎనిమిది జిల్లాల్లో వర్చువల్‌గా ప్రారంభం



**శంషాబాద్, జూన్ 28(ప్రజావినికిడి):**పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన పద్ధతిలోనే తెలంగాణలో కూడా వస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్మించిన రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. దీంతోపాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట్, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పార్టీ జిల్లా కార్యాలయాలను శంషాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలూ బీజేపీ మయం అయ్యాయని తెలిపారు. పార్టీ కార్యాలయాలు అంటే ఇటుక గోడలు కాదని, అది పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండి అభివృద్ధిలో కీలకంగా మారాలని సూచించారు. పార్టీ కార్యాలయాలు అంటే భవిష్యత్ తరాల కేంద్రాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి మిగతా2లో...



## పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,(ప్రజావినికిడి):జూన్ 28:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అడుగుజాడల్లో నడుస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. పీవీ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్ర పటానికి కవిత పూలమాలలేసి మిగతా2లో...

## పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి

హైదరాబాద్ బోరబండలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియో ప్రారంభోత్సవ

కార్యక్రమంలో వైద్యారోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్,జూన్ 28(ప్రజావినికిడి):**పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం అని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఆదివారం రాష్ట్రస్థాయి పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ బోరబండలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ నవీన్ యాదవ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగతా2లో...

## రాష్ట్రంలో విస్తారంగా వర్షం

ఆదివారం 450 ప్రాంతాల్లో కురిసిన వాన

నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం

వచ్చే మూడ్రోజులు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన



2లో

## బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

- మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్రం ● 2900 ఎకరాల భూమి అప్పగింత
- 12 లక్షల చెట్లు నరికివేత ● 2028లో మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి
- వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో



2లో

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం

జంతర్ మంతర్ వద్ద నీటి, పారిశుధ్య

సౌకర్యాలను నిలిపివేసిన ఢిల్లీ పోలీసులు

ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ లలో

రైతు నాయకుల గృహ నిర్బంధం

తొమ్మిదో రోజుకు చేరిన సీజేపీ ఆందోళన

# ఎస్ఎల్ బీసీ – డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్డు ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. **ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్దిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. **రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు** రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు. **మూసీ ప్రక్షాళనే తమ జీవిత లక్ష్యం** మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారని, అందుకే దాన్ని శుద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి పథకాలను అడ్డుకోవడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని, ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్ష?ళన ఆగదని స్పష్టంచేశారు. ఎస్సీ ఉపవర్గాల వర్గీకరణ, కులగణన వంటి చారిత్రక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా, ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనగల్లు మండల మహిళా సర్పంచులకు ఎంట్రీ పాసులు మంజూరు కాక నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజ్మీరా లక్ష్మణ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

**వికారాబాద్, (ప్రజావినికిడి): జూన్ 28:**బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్ష?డు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అప్పులు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పడం సరైంది కాదన్నారు. అప్పులు చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నేవీ రాడర్‌కు భూములు అడిగితే ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీతో కుమ్మక్కై దామగుండంలో నేవీ రాడర్‌కు భూములిచ్చిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పదివేల ఎకరాలకు నీళ్లు అందించే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము 90శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. కేసులకు కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని తెలిపారు.

2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌ల్లో పది మందితో 2,840 కమిటీలు వేసుకోవడం మంచి పరిణామమఅన్నారు. వికారాబాద్ వెళ్తున్న క్రమంలో మొయినాబాద్‌లోని తెలంగాణ అమరవీరుడు యాదిరె డ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చా రు. మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గట్టు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**న్యూఢిల్లీ,(ప్రజావినికిడి) జూన్ 28:** వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌తో సహా పరీక్షా విధానంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జంతర్‌మం తర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష?ను ప్రారంభించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జూన్ 20 నుంచి ఆందోళన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆందోళన ఆదివారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. తొలుత వాంగ్‌చుక్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సీజేపీ ప్రతినిధులు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం జంతర్ మంతర్ వద్దకు చేరుకుని రెండు నిమిషాల మౌనం పాటించిన అనంతరం సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ప్రారంభించారు. ఆయన దీక్ష?కు మద్దతుగావందలాది మంది యువకులు, విద్యార్థులు జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. పలువురు రైతు నాయకులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ నిరాహార దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్‌చుక్ కు మద్దతు తెలిపేందుకు వస్తున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌లకు చెందిన పలువురు రైతు నాయకులను జంతర్ మంతర్ చేరుకోకుండా నిరోధించేందుకు గృహ నిర్బంధంలో ఉంచుతున్నారని ఆరోపించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం మరువకముందే తాజాగా టెట్ పరీక్ష? పేపర్ లీక్ కారణంగా మహారాష్ట్ర టెట్ పరీక్షను రద్దు చేశారని, ఈ అవకతవకలపై జవాబుదారీతనం కోసం జరుగుతున్న నిరసనలో పాల్గొని మద్దతు తెలపాలని రైతులకు, విద్యార్థులకు, సంఘాలకు దీప్కే విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య కేవలం ఒక పరీక్షకు మాత్రమే పరిమితం కాదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వాసంపై ఉన్న విస్తృత ఆందోళనలను ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేశ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల విశ్వాసంపై తమకున్న తీవ్ర ఆందోళనలను తెలియజేయడమే తమ నిరసన లక్ష్యమని స్పష్టం చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన కొద్దిసేపటికే జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ పోలీసులు నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేశారని అభిజీత్ ఆరోపించారు. ఈ విషయంపై ?అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినా నిరసన ప్రదేశంలో ప్రాథమిక సౌకర్యాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు.

# సుప్రీం కొలీజియంలో హైదరాబాదీ సీనియర్ న్యాయమూర్తి



**న్యూఢిల్లీ,(ప్రజావినికిడి):**సుప్రీంకోర్టు కొలీజియంలో న్యాయమూర్తి పిఎస్ నరసింహ సభ్యులు కానున్నారు. ఆదివారం జస్టిస్ జెకె మహేశ్వరి రిటైర్మెంట్‌తో కొలీజియంలో సభ్యులుగా సుప్రీంకోర్టులో ఐదవ సీనియర్ న్యాయమూర్తి నరసింహకు అవకాశం దక్కింది. ఈ బాధ్యతల్లో ఆయన 2028 మే 2వ తేదీ వరకూ ఉంటారని సుప్రీంకోర్టు అధికారిక కార్యాలయ వర్గాలు ఆదివారం తమ ప్రకటనలో తెలిపాయి. ఇప్పటి మార్పుల తరువాత కొలీజియంలో ఇకపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎంఎం సుంద్రేష్‌తో పాటు జస్టిస్ పిఎస్ నరసింహ కూడా తాజాగా చేరుతారు. కొలీజియంలో సభ్యుడు అయ్యే న్యాయమూర్తి నరసింహ 1963 మే మూడున హైదరాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది, నిజాం కాలేజీ విద్యార్థి అయిన నరసింహ ఢిల్లీ యూనివర్సిటీలో 1988లో క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

# ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ప్రధాని మోడీ అన్నారు. దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో... ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని ప్రశంసించారు.

# హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్.. ప్రపంచంలోనే అతిపెద్ద సౌదీ చమురు దిగ్గజ సంస్థ అయిన 'సౌదీ అరామ్కో' కు చెందినదిగా అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# తెలంగాణలోనూ వస్తాం



(మొదటి పేజీ తరువాయి)

రావడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్రాంతి విరామం లేకుండా రానున్న రోజుల్లో భోగాలను పక్కనపెట్టి త్యాగాలు చేసి పార్టీని అధికారంలో తీసుకురావడానికి రాష్ట్ర కమిటీ కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా రూరల్ పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, బొక్క నరసింహారెడ్డి, చింతల నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు. తెలంగాణ నుంచి ప్రధానిగా ఎన్నికైన పీవీ ఇక్కడి ప్రజల స్వాభిమానాన్ని ఢిల్లీలో చాటారని కవిత ఈ సందర్భంగా కొనియాడారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను, గౌరవాన్ని ఏనాడూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అభిమానులుగా కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ తాము క్షమించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది చిన్నారులకు 22వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు, 900 ట్రాన్సిట్ పాయింట్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ పోలియో కార్యక్రమంలో 52 లక్షలకు పైగా వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న చిన్నారుల కోసం 2,800 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలియో లేదనే భావన మనలో ఉండకూడదనీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వల్ల కలిగే నష్టాలు, అలాగే అంగ వైకల్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది మూడు రోజులు పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్, డిప్యూటీ డీఎంఅం డ్‌హెచ్ఓ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విస్తారంగా వర్షం

**హైదరాబాద్,(ప్రజావినికిడి):** రాష్ట్రంలో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 450 రెయిన్‌గేజ్ సెంటర్ల పరిధిలో వర్షపాతం నమోదైంది. ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలలో అత్యధికంగా 8 సెంటీమీటర్ల భారీ వర్షం నమోదైంది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో, మంగళవారం ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, బుధవారం నాడు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం పడే సూచనలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి. టీజీడీపీఎస్ నివేదిక ప్రకారం అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు రావినూతల(ఖమ్మం) 8 సెంటీమీటర్లు, జానకంపేట(నిజామాబాద్) 7.8 సెంటీమీటర్లు, మాల్యాల్(జగిత్యాల) 7.78 సెంటీమీటర్లు, తాటికొండ(జనగాం) 7.6 సెంటీమీటర్లు, మోస్ర(నిజామాబాద్) 7.45 సెంటీమీటర్లు, సిరికొండ(నిజామాబాద్) 7.43 సెంటీమీటర్లు, తూంపల్లి(నిజామాబాద్) 7.33 సెంటీమీటర్లు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సోమవారం 29 జూన్ 2026

# పేదలకు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ అన్నదానం

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద 300 మందికి భోజనం పంపిణీ..

### సేవా కార్యక్రమంలో సినీ,టీవీ కళాకారుల భాగస్వామ్యం

**ఎల్బీనగర్,జూన్ 29,(ప్రజావినికిడి):**
బంజారాహిల్స్‌లో గల బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్,అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు,వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు.

ఈ సేవా కార్యక్రమంలో నటుడు విజయభాస్కర్, జబర్దస్త్ కళాకారుడు శాంతి కుమార్, గాయకుడు శ్రీకాంత్ రెడ్డి, నటుడు సీఎన్ రెడ్డి,జర్నలిస్టు స్వామి ముద్దం, మహేష్ చింతల వాలంటీర్లుగా పాల్గొని స్వయంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే



పేద రోగులు,వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు,స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన 8వ వార్డు కౌన్సిలర్ బి.ఎస్.సుధీర్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని 8వ వార్డు కౌన్సిలర్ బి.ఎస్.సుధీర్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, కవిత,అరుంధతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

### షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా షాద్ నగర్ పట్టణం లోని బస్ స్టాండ్ లో చిన్న పిల్లలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యర్యంలో పోలియో చుక్కలు వేశారు. ఈ క్రమంలో షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి (సిటీఆర్ ) చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చెంది తిరుపతి రెడ్డి (సిటీఆర్ ) మాట్లాడుతూ, ప్రతి తల్లితండ్రులు తమ తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికి భవిష్యత్ లో వైరస్ రాకుండా అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్వాడీ బృందం పాల్గొన్నారు.

# షాద్‌నగర్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### షాద్‌నగర్ బస్ స్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు - పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని బస్ స్టాండ్ అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పోలియో చుక్కలు వేశారు. ప్రతి చిన్నారికి పోలియో నిరోధక టీకా అందేలా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పెంటయ్య మురళీమోహన్ అప్పి,సంతోషి భాయి చందులాల్,



కొప్పునూరి ప్రవీణ్, రాజు నాయక్, బచ్చలి నరేష్,శివ ఎస్పీ,మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, సుజీవన్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్,మాజీ



జడ్పీటీసీ వెంకటరాం రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్, నాగమణి, తంగడపల్లి శంకర్, మంగ అశోక్, జయప్రకాశ్, రవితేజ,నీరటి వాసు,షఫీద్దిన్, హెల్త్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికి 'కోరని' ఫ్యామిలీ కృషి



**హిమాయత్ నగర్ (ప్రజావినికిడి) :** ప్రతి ఐదేళ్లలోపు పిల్లలంతా పోలియో చుక్కలు వేయించుకోని, ఆరోగ్యంగా ఉండాలని కోరని అక్షయ,కోరని శ్రేష్ఠ కోరారు. ఆదివారం అంతర్జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ పరిధి బుద్వేల్లోని హరిజన బస్తీ అంగన్వాడీ కేంద్రంలో వారు పలువురు పిల్లలకు పోలియోపై అవగాహన కల్పించారు. పోలియో అనేది భయంకరమైన వ్యాధి అని,దీనికి సరైన చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. పోలియో చుక్కలు శరీరంలోకి ప్రవేశించి, పోలియో వైరస్ను ఎదుర్కొనే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుందన్నారు. అనంతరం చిన్నారులు శ్రేష్ఠ, అక్షయ పోలియో చుక్కలు వేయించుకొన్నారుతర్వాత, 300 మందికిపైగా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజానికి ఈ చిన్నారులు చేసిన కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత, సహాయకులు సరిత,శిల్ప, శోభన్,పలువురు చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు ప్రతి చిన్నారికి రక్షణ కవచం

### చౌదర్ గూడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్

**శంషాబాద్,(ప్రజావినికిడి):**
జూన్ 28, మండల పరిధిలోని చౌదర్ గూడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మి, ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులకు వారు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ



నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రి సహకరించాలని అయన అన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనలో పల్స్ పోలియో చుక్కలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పిల్లలకు సమయానికి చుక్కలు వేయించడం ద్వారా జీవితాంతం రక్షణ



కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుమ్మరి అరుణ, మామిళ్ళ సబిత మల్లేష్,బక్క రాజు,మల్చలం మోహన్ రావు, తాళ్ల బిక్షపతి టీచర్ అమూల్య, ఆశా వర్కర్ కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీడాక్టర్ ఆర్తీ కృష్ణ మధుయాష్కిగౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ,ఏఐసీసీ సెక్రటరీ డాక్టర్ ఆర్తీ కృష్ణ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కిగౌడ్ ని బంజారాహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్తీ కృష్ణ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఇన్చార్జిగా కూడా ఉన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు సంబంధించిన ఏర్పాట్లను ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ సామ్ పిట్రోడా, మధుయాష్కి గౌడ్ తో కలిసి ఆర్తీ కృష్ణ కూడా పర్యవేక్షిస్తుంటారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు వారి మధ్య సంభాషణకు వచ్చాయి.



# హజ్ యాత్ర పూర్తి చేసుకుని తిరిగి స్వదేశానికి చేరుకున్న యాత్రికులు





**శంషాబాద్,(ప్రజావినికిడి):**
సౌదీ అరేబియాలో పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న యాత్రికులు ఆదివారం ఉదయం స్వదేశానికి సురక్షితంగా తిరిగి చేరుకున్నారు. తెలంగాణ కేంద్రంగా పనిచేస్తున్న అల్ మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు 45 రోజుల అనంతరం తిరిగి హైదరాబాద్- శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. మక్కా,మదీనా పవిత్ర స్థలాలను దర్శించుకున్నారు. 45 రోజుల ముందు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి జెడ్డా బయలుదేరిన ఈ బృందం యొక్క అన్ని మతపరమైన కర్మకాండలు పూర్తిచేసి అనంతరం తిరిగి భారత్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ,
యాత్రికులకు విమాన టికెట్లు, వసతి,భోజనం, మక్కా,మదీనాలో రవాణా అలాగే ముజాలిం సహాయంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా యాత్ర జరిగేలా చూశాం అన్నారు. ఈ ఏడాది సౌదీ ప్రభుత్వం నూతన నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం హాజీలు మాట్లాడుతూ,
హజ్ యాత్ర ముగించుకుని వచ్చిన హాజీలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ట్రావెల్స్ వాళ్లు ఇచ్చిన మార్గదర్శకం సహకారం వల్ల మా హజ్ యాత్ర చాలా సులభంగా ప్రశాంతంగా జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు కూడా అందరూ క్షేమంగా తిరిగి రావడం దేవుని దయ అని హాజీలు అన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో హాజీలకు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పూలమాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మరో ప్రభంజనం సృష్టించబోతుంది

**సీపీఐ- ఏఐటీయూసీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు**

**సాదరంగా ఆహ్వానించిన**

**బిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి**

**సమిష్టితో కృషి చేస్తే రాజ్యాధికారం మనదే**




**శంషాబాద్,(ప్రజావినికిడి):** జూన్ 28, రాష్ట్రంలో మరో మారు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభంజనం సృష్టించబోతుందని రాబోయే రోజుల్లో అందరం కృషి చేస్తే రాజ్యాధికారం మనదే అవుతుందని రాజేంద్రనగర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ పట్టోల కార్తీక్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లొల్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో, శంషాబాద్ 119వ డివిజన్ అధ్యక్షులు కొనమొల్ల శ్రీనివాస్, ఆధ్వర్యంలో సీపీఐ -ఏఐటీయూసీకి చెందిన 150 మంది పలువురు ప్రముఖ కార్మిక నాయకులు,ఆదివారం బీఆర్ఎస్ పార్టీలోపెద్ద ఎత్తున చేరారు.అన్నెపు ప్రభు ముదిరాజ్
(సీపీఐ–ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు), అరుణ్ ముదిరాజ్ (ఆనంద్ గ్రూప్ సీఈవో),బి.లింగం యాదవ్ (సెంట్రింగ్ యూనియన్), చాంద్ పాషా (ఫాల్స్ సీలింగ్ యూనియన్), శ్రీనివాస్ చారి, శ్రీధర్,దేవేందర్ నాయక్, సతీష్ ముదిరాజ్,రాజు గౌడ్,లోకేష్ నాయక్ (బంజారా మేస్త్రి యూనియన్ ), మనీష్ పటేల్ (ఇండస్ట్రీస్ లేబర్ యూనియన్ నాయకుడు) పాటు పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మిక సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరి తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా పట్లొల్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం,ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని అన్నారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు అన్యపు ప్రభు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే పట్లొల్ల కార్తీక్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతోనే తాము పార్టీలో చేరినట్లు తెలిపారు.కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి,రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం,పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 118 ,119 డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ



జయసింహ,పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి పరందాములు, బైరమోని మల్లేష్, చరణ్,కృష్ణ రెడ్డి, రాచమల్ల రమేష్, మురళి గౌడ్, మంచర్ల హరికృష్ణ, మాడపాటి నరేందర్,యూత్ అధ్యక్షులు జీవీ పవిత్ర సాగర్,శివ గౌడ్,దీపక్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ, కార్యకర్తలు,కార్మిక సంఘాల ప్రతినిధులు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దూసకల్ గ్రామంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**చిన్నారులకి పోలియో చుక్కలు వేస్తున్న సర్పచ్ ఉప సర్పంచ్**




**షాద్ నగర్, (ప్రజావినికిడి):**ఫరూక్ నగర్ మండల్ దూసకల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి గ్రామ ప్రజలు గ్రామంలోని 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కలు వేయించారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ చిన్నారులను పోలియో బూత్‌లకు తీసుకువచ్చి చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మేడం మాట్లాడుతూ,0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అందరికి కూడా పోలియో చుక్కలు వేయించడం ఎంతో ఎంతో ముఖ్యమని తెలిపారు.తల్లి తండ్రులు ఈ విషయం నిర్లక్యం చేయవద్దని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో డాక్టర్ శ్వేత మేడం,సర్పంచ్ జ్యోతిర్మయి.అంజి .ప్రజాప్రతినిధులు, పెద్దలు కూడా కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలు ఆరోగ్య శాఖ చేపట్టిన ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించడంతో దూసకల్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం దూసకల్ డాక్టర్ శ్వేత మేడం గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి అంజి ,ఉప సర్పంచ్ ఐనాల కుమార్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు..లింగారం యాదయ్య ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ప్రజాప్రతినిధులు, పెద్దలు కూడా కార్యక్రమంలో ప్రజలు ఆరోగ్య శాఖ చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పిల్లలకు పోలియో చుక్కలు వేసిన మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
ఆదివారం రోజు ఉమ్మడి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ యూపీ హెచ్ సి హాస్పిటల్‌సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాలఎస్ కే డి నగర్ డిపిఎస్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు.0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి అని.పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు మౌనిక,అక్సా పాల్ పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.



## గాంధీనగర్ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న వేణుగోపాల్..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్‌నగర్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక మహిళా కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న వేణుగోపాల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలియో వ్యాధి నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే శారీరక వైకల్యాలను నివారించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని,ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




# సర్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం రోజు కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నందు నిర్వహించిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అవగాహన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రజలకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా నమోదు కావడానికి అవసరమైన పత్రాలను సమర్పించాలని, ఎవరికైనా సమస్యలు ఉంటే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని,ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారస పార్టీ నాయకులు ఇటికల యాదగిరి,దీప్ లాల్,మహమ్మద్ యాసిన్,బిఎల్ ఓ అనిత స్థానిక ప్రజలు పాల్గొని సర్ ప్రక్రియపై అవగాహన పొందారు.



# శంషాబాద్ 118వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా యాపచెట్టు యాదగిరి





**శంషాబాద్,(ప్రజావినికిడి):**
జూన్ 28, బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ జిహెచ్ఎంసి 118వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా యాపచెట్టు యాదగిరి నియమితులయ్యారు.బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ జిహెచ్ఎంసి 118వ డివిజన్ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా యాపచెట్టు యాదగిరికి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాపచెట్టు యాదగిరి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన బీఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని,పార్టీ ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 118, 119 డివిజన్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ కు, 118వ డివిజన్ జనరల్ సెక్రటరీలు గాజుల రాహుల్ , జనార్ధన్ యాదవ్ , డివిజన్ ఉపాధ్యక్షులు గడ్డమీది యాదగిరి,బాత్కు మహేష్ యాదవ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, గ్రామ యువకులు బాలా ప్రసాద్, విజేందర్,పవన్, రుక్మేందర్, ఆనంద్,సంతోష్, అలాగే తనకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, శ్రేయోభిలాషులకు యాపచెట్టు యాదగిరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్ ప్రక్రియ సక్రమంగా వినియోగించుకోవాలని చిన్న సాకును చూయించి ఓట్ల తొలగించే విధంగా ఉండకూడదు.

**భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఎండి ఫైమీద**






**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
28,6,26,రోజు భారత జాతీయ మహిళా సమాఖ్య ఆదిభట్ల సర్కిల్ సమితి మహాసభ వట్టి విజయ అధ్యక్షత తుర్కయంజాల్ లో గల శ్రీ దుర్గా విలాస్ హోటల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షురాలు పోచమోని నీలమ్మ అట్లాగే రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఫైమీద కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఏదో రకమైన అణిచివేతకు గురవుతూనే ఉన్నారు ప్రస్తుతం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని, అణచివేతకు గురవుతున్నారని,ఈరోజు మహిళా ప్రతి రంగంలో వారికి సరి అయిన రక్షణ లేదు ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 2500 చొప్పున ప్రతి మహిళకు ఇస్తానని అట్లాగే నెరవేరని హామీల పట్ల మహిళలు వారి హక్కును ప్రభుత్వమిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని లేని ఎడల మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,రాష్ట్ర సమితి సభ్యులు ఓ యాదయ్య అట్లాగే ఆదిభట్ల సర్కిల్ కార్యదర్శి సిపిఐ కాటమరాజు మాట్లాడుతూ, క్రమశిక్షణతో మహిళ కమిటీ పని చేయాలని మా సహాయ సహకారాలు ఉంటాయని గతంలో మహిళా సమాఖ్య బలంగా ఉండేది అదేవిధంగా ఇప్పుడు కూడా తీర్చిదిద్దుకోవాలని ప్రస్తుతం మహిళలకు రాజకీయంగా ముందుకు వచ్చి తమ సమస్యల పైన పనిచేయాలని అట్లాగే 33% మహిళా రిజర్వేషన్ అమలుకై ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా ఆదిభట్ల సర్కిల్లో నూతన కమిటీ పని చేయాలని మా సహాయ సహకారాలు ఉంటాయని చెప్పడం జరిగింది.అనంతరం నూతన కౌన్సిల్ ని ఏర్పాటు చేశారు.నూతన అధ్యక్ష కార్యదర్శులు వట్టి విజయ,డి.రోజా తోపాటు 15 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు శివప్రసాద్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కల్పిస్తాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ
- ఇందిరా పార్క్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం
- ఇందిరా పార్క్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం
- ఉద్యమకారులకు ఇంటి స్థలం, పింఛన్,గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్
- ఉద్యమకారుల హక్కుల సాధనకు సంఘటిత పోరాటం అవసరం
- తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలి
- షాద్ నగర్ ఉద్యమకారుడు, ఉద్యమకాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్ రాంరెడ్డి











**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు సముచిత గుర్తింపు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్‌లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కేకే కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు,వివిధ జిల్లాలకు చెందిన ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి.వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు ఇప్పటికీ సరైన గుర్తింపు లభించలేదన్నారు. ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం,గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, గుర్తింపు కార్డులు, నెలవారీ పింఛన్ అందించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు.
తెలంగాణ ఉద్యమం శతాబ్ద కాలంలో జరిగిన గొప్ప ప్రజా ఉద్యమాల్లో ఒకటని పేర్కొంటూ, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కార్మికులు,ప్రజా సంఘాల నాయకులు అందరికీ ప్రభుత్వం న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉద్యమంలో అమరులైన వారికి ఘన నివాళులు అర్పిస్తూ,వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం లభించలేదని, కొద్దిమందికి మాత్రమే పరిమిత అవకాశాలు కల్పించారని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు చర్యలు చేపట్టడం స్వాగతించదగిన విషయమని అన్నారు. కేశవరావు కమిటీ ద్వారా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ చేపట్టడాన్ని తెలంగాణ ఉద్యమకారుల సంఘం స్వాగతిస్తోందని పేర్కొన్నారు.
తెలంగాణ ఉద్యమకారులు సంఘటితంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి రావాల్సిన గౌరవం,సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లు

- ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి
- గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలి
- ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి
- నెలవారీ పింఛన్ సౌకర్యం కల్పించాలి

అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,డాక్టర్ పిడమర్తి రవిలను పి.వెంకట్ రాంరెడ్డి ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ కె. దిలీప్ కుమార్,విద్యార్థి నేత జాంగారి రవి, జాంగారి నర్సింహులు, అదెల్ల రాజు, కుడుముల మల్లేష్,సునీల్ రెడ్డి,మహేందర్, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో ఉర్దూ బోధిస్తున్నారని ప్రిన్సిపాల్‌పై దాడి...

**బీజేపీ నేతలపై చర్యలు తీసుకోవాలన్న షమా మహమ్మద్**



- **నిజామాబాద్‌లో ప్రిన్సిపాల్‌పై బీజేపీ నేతలు దాడి చేశారన్న ఆరోపణలు**
- **స్కూల్‌లో ఉర్దూ బోధించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నేతలు**
- **సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జాతీయ నేత డిమాండ్**
- **పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందంటూ వీడియో వైరల్**
- **ఘటనకు నిరసనగా సోమవారం నిజామాబాద్ జిల్లా బంద్‌కు పిలుపు**

**నిజామాబాద్(ప్రజావినికిడి):**
నిజామాబాద్ జిల్లాలో ఓ పాఠశాలలో ఉర్దూ బోధిస్తున్నారన్న కారణంతో ప్రిన్సిపాల్‌పై కొందరు బీజేపీ నేతలు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసుల సమక్షంలోనే ప్రిన్సిపాల్‌ను చెంపదెబ్బ కొడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయంపై రాజకీయంగా దుమారం రేగింది.

### అసలేం జరిగింది?

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని భారత్ చంద్ర పాఠశాలలో శనివారం ఈ ఘటన జరిగింది. పాఠశాల యాజమాన్యం ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ అమెర్ ఖాన్, ఉర్దూను ద్వితీయ భాషగా బోధించేందుకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొందరు స్థానిక బీజేపీ నేతలు పాఠశాలలోకి ప్రవేశించి, తమ పిల్లలకు ఉర్దూ పాటలు, మతపరమైన అంశాలు నేర్పుతున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వారు ప్రిన్సిపాల్ అమెర్ ఖాన్‌పై దాడి చేసి, చెంపదెబ్బ కొట్టారు.
ఈ ఘటనపై కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ షమా మొహమ్మద్ తీవ్రంగా స్పందించారు. ప్రిన్సిపాల్‌పై దాడి చేస్తున్న వీడియోను ఎక్స్ లో పోస్ట్ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. "తెలంగాణలోని ఓ పాఠశాలలోకి బీజేపీ గూండాలు చొరబడి, పోలీసుల ముందే ఉర్దూ బోధిస్తున్న ఉపాధ్యాయుడిపై దాడి చేశారు. ఈ ఘటనలో సంబంధిత పోలీసు అధికారులను సస్పెండ్ చేసి, బీజేపీ గూండాలను కఠినంగా శిక్షించాలి" అని ఆమె డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ చెప్పే 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' ఎక్కడ? అని ఆమె ప్రశ్నించారు.

### ప్రిన్సిపాల్ ఆవేదన

మరోవైపు, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకే ఉర్దూను రెండో భాషగా ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ అమెర్ ఖాన్ తెలిపారు. తనను, మరో ఉపాధ్యాయుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, చాలాసేపు నేలపై కూర్చోబెట్టారని, దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.
ఈ ఘటనను మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ) నేత అంజద్ ఉల్లా ఖాన్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ క్రమంగా ఆరెస్సెస్ ప్రయోగశాలగా మారుతోందని ఆయన ఆరోపించారు. ఈ దాడికి నిరసనగా సోమవారం నిజామాబాద్ జిల్లా బంద్‌కు పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఈ ఘటనతో జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## స్వార్థ ప్రయోజనాలకు వాడితే జైలు శిక్ష తప్పదన్న సుప్రీంకోర్టు..!

### -జర్నలిస్టుల బాధ్యతను గుర్తుచేస్తున్న తాజా తీర్పు




**జూన్ 28(ప్రజావినికిడి):**
భారత ప్రజాస్వామ్యంలో పౌరుడికి లభించిన అత్యంత శక్తివంతమైన అస్త్రం లి'సమాచార హక్కు చట్టం'లి . ప్రభుత్వాల పనితీరులో పారదర్శకతను పెంచడానికి, అవినీతిని వేరుతో సహా పెకలించడానికి తెచ్చిన ఈ చట్టం.. నేడు కొందరి స్వార్థపరుల చేతుల్లో దారి తప్పుతోంది. ఉదాత్తమైన ఆశయంతో రూపుదిద్దుకున్న ఈ చట్టాన్ని కొందరు కేవలం 'బ్లాక్‌మెయిలింగ్' సాధనంగా మార్చుకోవడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యక్తిగత లబ్ధి కోసం, అధికారులను, ప్రైవేటు వ్యక్తులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేసే నకిలీ ఆర్టీఐ కార్యకర్తలకు జైలు గది రెడీగా ఉందని న్యాయస్థానం ఇచ్చిన స్ట్రాంగ్ వార్నింగ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

**సుప్రీంకోర్టు తీర్పు: నకిలీల ఆటలకు చెక్!**
తాను ఒక ఆర్టీఐ కార్యకర్తను అని చెప్పుకుంటూ, లొసుగులను వెతకడం, అధికారులను లేదా ప్రైవేటు వ్యక్తులను బెదిరించడం, ఆపై భారీగా ముడుపులు అందుకోగానే వెనక్కి తగ్గడం.. ఇదీ కొందరు నకిలీ కార్యకర్తలు సాగిస్తున్న అక్రమ దందా. ఇలాంటి తీవ్రమైన బ్లాక్‌మెయిలింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం పూర్తిగా తోసిపుచ్చింది. అంతేకాకుండా సదరు నకిలీ కార్యకర్తకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కూడా అత్యున్నత న్యాయస్థానం ఖరాకండిగా నిరాకరించింది. చట్టాన్ని స్వార్థానికి వాడితే కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పింది.

**జర్నలిజానికి ఇది ఒక బ్రహ్మాస్త్రం!**
ఈ నేపథ్యంలో, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసే నిజాయితీ గల జర్నలిస్టుల పాత్ర మరింత కీలకమైంది. నకిలీ కార్యకర్తలు వ్యక్తిగత లబ్ధి కోసం సమాచారాన్ని దాచిపెడితే.. ఒక నిఖార్సైన విలేకరి సమాజ హితం కోసం సమాచారాన్ని వెలుగులోకి తెస్తాడు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజానికి ఆర్టీఐ ఒక తిరుగులేని ఆయుధం.

**నిజాల వెలికితీత:**
ఊరిలో పడాల్సిన రోడ్డు కాగితాలకే పరిమితమైతే... ఆ గుట్టు రట్టు చేసి, నిజాలు బయటకు తీసేది ఆర్.టి.ఐ లిప్రజాధనం రక్షణ:లి ప్రజల సొమ్ము పక్కదారి పడుతుంటే, అధికారిక రికార్డుల సాక్ష్యాలతో పాలకులను, అధికారులను నిలదీసేది ఆర్.టి.ఐ

ఒక నిజమైన విలేకరి ఆర్టీఐని సొంత లాభం కోసం వాడడు. సమాజ శ్రేయస్సు కోసం, వార్తల వెనుక ఉన్న అసలు నిజాలను ప్రజల ముందుకు తేవడానికి మాత్రమే వాడతాడు.
ఒక విలేకరి లేదా పౌరుడు సేకరించే సమాచారం వ్యక్తిగత బ్లాక్‌మెయిలింగ్‌కు వాడితే అది నేరం. కానీ, అదే సమాచారాన్ని వార్తగా మలిచి ప్రజల ముందుకు తెస్తే అది సామాజిక విప్లవం. సుప్రీంకోర్టు ఇచ్చిన హెచ్చరిక నకిలీలకే కానీ, సమాజ హితం కోసం పోరాడే నిజాయితీ గల పౌరులకు, జర్నలిస్టులకు కాదనే విషయాన్ని గమనించాలి. అవినీతి రహిత సమాజ స్థాపన కోసం, పత్రికా విలువలను కాపాడుకుంటూ, సమాచార హక్కు చట్టాన్ని మరింత బాధ్యతాయుతంగా వాడుదాం. వ్యవస్థలో మార్పు కోసం కలం కదుపుదాం!

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నిండు జీవితానికి - రెండు చుక్కలు : రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం

**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైంది. అప్పుడే పుట్టిన పసికందు దగ్గర నుంచి 5 ఏళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ భాగస్వా మ్యులై తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రారంభించారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేశారు. చిన్నారులకు వేసే రెండు చుక్కలు - జీవితానికి రక్షణ, భవిష్యత్తుకు భరోసాగా ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు.ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో వ్యాక్సిన్లు : మెదక్ మున్సిపల్ కార్యాలయంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్?తో కలిసి ప్రారంభించారు. జిల్లాలో ఐదు సంవత్సరాలలో



పు ఉన్న పిల్లలు 75 వేల మంది ఉన్నారని, వారి తల్లిదండ్రులు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈరోజు వేయించని వారు రేపు, ఎల్లుండి తమ ఇంటి వద్దకు వచ్చే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. లంగర్‌హౌస్ పరిధిలోని హరిదాస్‌పుర అంగన్?వాడీ కేంద్రంలో ఉదయం నుంచే వైద్యసిబ్బంది చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో వ్యాక్సిన్ వేయించి, పోలియో నిర్మూలనలో తల్లిదండ్రులు భాగస్వామ్యులు కావాలని వైద్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.పోలియో చుక్కలు చిన్నారులకు రక్షణ కవచం : అయిదేళ్ల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగు తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదం డ్రులందరూ తప్పనిసరి గా భాగస్వాములు కావాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయన్నారు. చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి, బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ, పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని పోస్టు చేసింది.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి



**హైదరాబాద్, జూన్ 28 :** ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కల ం వేయించాలని తల్లిదండ్రులకు తెలంగాణ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. పోలియో రహిత తెలంగాణ లక్ష్యంగా తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది విస్తృత చర్యలు చేపడుతున్నారని వివరించారు. బోరబండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి (ఆదివారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావుకు కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ ఘన నివాళులు

**హైదరాబాద్, జూన్ 28 :** భారత మాజీ ప్రధాని, భారతరత్న పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి నేడు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు.. పీవీకి ఘన నివాళులు అర్పించారు.ఆర్థిక సంస్కరణలకు ఊతమి చ్చారు: కేసీఆర్ఆర్థిక సంస్కరణలకు ఊతమిచ్చి, భారత దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన తెలం గాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నానని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమంలో కేసీఆర్ పోస్టు పెట్టారు.దేశానికి అమూల్యమైన సేవలను పీవీ అందించారు: హరీశ్‌రావుతెలంగాణ గర్వించే బిడ్డగా, అత్యుత్తమ పరిపాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా దేశానికి అమూల్యమైన సేవలను భారతరత్న పీవీ నరసింహారావు అందించారని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. పీవీ జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమంలో హరీశ్‌రావు పోస్టు పెట్టారు.



దేశాన్ని భారీ ఆర్థిక సంక్షోభం నుంచి పీవీ గట్టెక్కించారు: కేటీఆర్ఆర్థిక సంస్కరణలకు ఆద్యు డు, బహుభాషా కోవిదుడు, రాజనీతిజ్ఞుడు భారతరత్న పీవీ నరసింహారావు అని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. గడ్డుకాలంలో దేశాన్ని భారీ ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించారని కొనియాడారు. ఆయన తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని తెలిపారు. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ హయాంలో ఎంతో ఘనంగా నిర్వహించామని ప్రస్తావించారు. వెటర్నరీ యూనివర్శిటీకి పీవీ పేరు పెట్టామని చెప్పుకొచ్చారు. ఈ మాధ్యమంలో కేటీఆర్ పోస్టు పెట్టారు.

# హైదరాబాద్‌లో వేల కోట్ల విలువైన భూకబ్జాకు టీడీపీ ఎంపీ భారీ స్కెచ్.

**హైదరాబాద్ :** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) టార్గెట్‌గా మాజీ ఎంపీ కేశినేని నాని సోషల్ మీడియా ట్విట్టర్ ఎక్స్ వేదికగా మరో సంచలన పోస్టు పెట్టారు. హైదరాబాద్ నగర శివార్లలోని ప్రగతి నగర్, షంషిగూడ పరిధిలో గల వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూముల కబ్జా యత్నాన్ని అడ్డుకోవాలని కోరుతూ తెల ంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదు పాయాల సంస్థ ఐటీ పార్క్ కోసం కేటాయించిన దాదాపు 112.72 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని.. దీనిని తక్షణమే నిలిపివేయాలని కేశినేని నాని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.ఈ భూవివాదం వెనుక విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో పాటు ఆయన బినామీలుగా వ్యవహరిస్తున్న మెసర్స్ ఎక్సెల్లా ప్రాపర్టీస్ ఉన్నట్లు కేశినేని నాని ఆరోపించారు. ఈ స్థలానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జారీ చేసిన జప్తు





ఆదేశాలు, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ విధించిన ఆంక్షల ఉనికిని పూర్తిగా దాచిపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ వాస్తవాలను మరుగున పరుస్తూ.. సుప్రీంకోర్టులో ఒక మోసపూరితమైన రాజీ ఒప్పందాన్ని ముందుకు తెచ్చి ప్రభుత్వ భూమిని నొక్కేయాలని చూస్తున్నారని నాని తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు.ఈ వివాదాస్పద భూమిపై ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు ఎలాంటి యాజమాన్య హక్కులు లేవని గతంలో జిల్లా కలెక్టర్ సమర్పించిన అఫిడవిట్ ద్వారా స్పష్టమైందని కేశినేని నాని గుర్తుచేశారు. కలెక్టర్ నివేదిక ప్రకారం అక్కడ జీరో ప్రైవేట్ టైటిల్ ఉన్నప్పటికీ.. అక్రమార్కులు రాత్రికి రాత్రే అక్కడ ఆక్రమణలు ప్రారంభించారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో తెలంగాణ సీఎంవో అడ్వకేట్ జనరల్ ద్వారా తక్షణమే జోక్యం చేసుకుని ఈ అక్రమ భూ బదలాయింపు ప్రక్రియను కోర్టుల ద్వారా బ్లాక్ చేయాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు, ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా యంత్రాంగాన్ని ఈ స్థలంలో తక్షణమే రంగంలోకి దించాలని కేశినేని నాని డిమాండ్ చేశారు. హైడ్రా దళాలను మోహరించి ఇప్పటికే మొదలైన ఆక్రమణలను పూర్తిగా తొలగించి, ఐటీ పార్క్ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి నకిలీ పత్రాలు, మోసపూరిత ఒప్పందాలు సృష్టించిన విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో పాటు ఆయన వెనకుండి నడిపిస్తున్న సూత్రధారులపై తెలంగాణ పోలీసులు తక్షణమే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ కేశినేని నాని తన ట్వీట్‌లో డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో సాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (సర్) ప్రారంభమైన విషయం తెలిసిందే. ఓటర్ లిస్ట్‌ను ఈసీ (ఎన్నికల సంఘ ం) ఈ ఏడాది చివర్లో విడుదల చేయనున్న ఓటర్ల జాబితాను అత్యంత కచ్చితత్వంతో రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను అమలు చేస్తున్నారు. జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు ఇంటింటికీ బూత్ లెవల్? అధికారులు (బీఎల్‌వోలు) వెళ్తున్నారు. వీరితో పాటు రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు కూడా పరిశీలిస్తూ ఉంటారు. ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలను నింపి అందించాల్సి ఉంటుంది. 2002లో మీకు ఓటు హక్కు ఉంటే అది ఎక్కడుందనే వివరాలను బీఎల్‌వోలు అడుగుతారు. తెలియకపోతే బీఎల్‌వో వద్ద ఉన్న ఓటరు జాబితాలోని పేరు పరిశీలిస్తారు. ఈసీ వెబ్‌సైట్‌లో 2002 నాటి ఓటరు జాబితాతో వివరాలు మీరు కూడా సులభంగా తెలుసుకోవచ్చు. ఎలా చెక్ చేయాలో తెలుసుకుందా ం.ఆదిలాబాద్ 4 జిల్లాలుగా : 2002లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు ఉండేవి. ప్రస్తుతం నాలుగు జిల్లాలుగా



రూపాంతరం చెందింది. జిల్లాలో హద్దులు మారి నియోజకవర్గాల స్వరూపం మారింది. మంచిర్యాల జిల్లా పరిధిలోని గతంలో లక్షెట్టిపేట, చెన్నూరు నియోజకవర్గాలు ఉండగా, ప్రస్తుతం లక్షెట్టిపేట మంచిర్యాలగా రూపాంతరం చెందింది. పౌరులు తమ ఓటు కార్డుకు సంబంధించిన వివరాలు చూసుకునేలా ఎన్నికల సంఘం(ఈసీ) వెసులుబాటు కల్పించింది.ఈసీఐనెట్‌లో ముందుగా ఎన్నికల సంఘం(ఈసీ) సిటిజన్ సర్వీస్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. వెబ్‌సైట్‌ను సందర్శించాలి. సెర్చ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ సర్ బాక్స్ అనే ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. ఇక్కడ సెర్చ్ బై ఎలక్టోరల్ డీటెయిల్స్ అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. రాష్ట్రం తెలంగాణ, జిల్లా ఆదిలాబాద్ అని ఎంచుకుని 2002లో మీ నియోజకవర్గం సెలక్ట్ చేయాలి. ఓటరు పేరు, క్యాప్చాను ఎంటర్ చేసి సెర్చ్ చేస్తే ఈ పేరున్న ఓటర్ల జాబితా వస్తుంది. అందులో మీ పేరు ఎక్కడ ఉందో గుర్తించి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు.ఈ వివరాలు నమోదు చేస్తే చాలు : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ? సర్వేలో భాగంగా మీ పేరు, తండ్రి/భర్త పేరు, బంధుత్వం, వయసు, రాష్ట్రం, జిల్లా నియోజకవర్గం పేర్లు వస్తాయి. పోలింగ్ కేంద్రం నెంబరు పేరు ఉంటుంది. ఇందులో మీ ఓటు ఏ సీరియల్ నెంబరులో కనిపిస్తుందో అదే పార్ట్ సీరియల్ నెంబరు అని అర్థం. బూత్? లెవల్? అధికారులు ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారంలో ఇవి నమోదు చేస్తే సరిపోతుంది. ఫామ్ నింపండిలా : ఓటరు పేరు, అడ్రస్, పార్ట్ నంబరు, శాసనసభ లేదా లోక్‌సభ నియోజకవర్గ వివరాలు, సీరియల్ నంబరు, ఎపిక్ నంబరు ఓటరు పాత ఫొటో, క్యూఆర్ కోడ్ ముందే ముద్రించి ఉంటాయి. ఓటరు పాత ఫొటో (ముద్రించి ఉన్న) పక్కన ఓటరు ప్రస్తుత ం తాజా ఫొటోను అతికించాల్సి ఉంటుంది. మొదటి కాలమ్‌లో 2002 ఎస్ఐఆర్‌లో ఓటరు లిస్ట్‌లోని ఓటరు వివరాలు అందించాలి. వ్యక్తి పేరు, రాష్ట్రం, ఎపిక్? నంబరు, జిల్లా, శాసనసభ నియోజకవర్గం, సీరియల్ నంబరు, పార్ట్ నంబరును తెలిపాల్సి ఉంటుంది.రెండో కాలమ్‌లో ఓటరుకు మొదటి కాలమ్‌లో ఓటరుతో (గత ఎస్ఐఆర్ జాబితాలో పేరున్న) ఉన్న బంధం గురించి వివరించాలి. తర్వాత కాలమ్?లో ఓటరు డేట్ ఆఫ్ బర్త్, ఆధార్ నంబరు (ఆప్షనల్), మొబైల్? నంబరు, తల్లి పేరు, తల్లి ఎపిక్ నంబరు (తెలిసినట్లయితే), తర్వాత తండ్రి పేరు, తండ్రి ఎపిక్? నంబరు (తెలిస్తే), జీవిత భాగస్వామి పేరు (భార్య లేదా భర్త), భాగస్వామి ఎపిక్ నంబరు (తెలిస్తే) వివరాలను అందించాల్సి ఉంటుంది. ఇదే తరహాలో రెండో ఫారంను కూడా నింపాలి. వీటిలో ఒకటి రసీదును మన వద్దే ఉంచుకోవాలి. బీఎల్‌వో అధికారికి అందజేయాలి.

# హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు.. ఆ కిచెన్లను చూసి షాక్

**హైదరాబాద్, జూన్ 28:** నగరంలోని ఐటీ కారిడార్ పరిధిలోని ప్రముఖ రెస్టారెంట్లలో సైబరాబాద్ కమిషనరేట్ ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల్లోని పలు ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో సైబరాబాద్ సీవీఎంసీ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఆహార భద్రత, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాల్లో తీవ్ర లోపాలు బయటపడటంతో పలువురు రెస్టారెంట్ యాజమాన్యాలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు.గచ్చిబౌలిలోని షా గౌస్ రెస్టారెంట్‌లో ఈగలు తిరుగుతూ ఉండటం, వంటశాల అపరిశుభ్రంగా ఉండటం, తెరిచి ఉన్న డ్రెయిన్లు, లేబుళ్లు లేని ఆహార పదార్థాలను అధికారులు గుర్తించారు. పరిశుభ్రత ప్రమాణాల్లో కేవలం 65 శాతం హైజీన్ రేటింగ్ రావడంతో యాజమాన్యానికి ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. సిబ్బందికి అవసరమైన మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు కూడా లేకపోవడాన్ని గుర్తించారు. ఈ రెస్టారెంట్‌కు హైజీన్ రేటింగ్‌లో 67 శాతమే రావడంతో నోటీసులు



జారీ చేశారు. మాదాపూర్‌లోని ఐడియల్ కిచెన్‌లో ఫ్రీజర్‌లో నిల్వచేసిన పిండివంటలపై బొద్దింకలు కనిపించగా, మినపప్పులో పురుగులు ఉండటాన్ని అధికారులు గుర్తించారు. ముడి పదార్థాల నిల్వలోనూ తీవ్ర లోపాలు బయటపడటంతో 67 శాతం హైజీన్ స్కోర్ నమోదు చేసి ఈ సంస్థకు కూడా ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు అందజేశారు. కొండాపూర్‌లోని పాలమూరు గ్రిల్‌లో లేబుల్ ట్యాంపరింగ్, గడువు ముగిసిన మష్రూమ్స్ నిల్వ చేసినట్లు అధికారులు గుర్తించారు. పాత ఆహార పదార్థాలను అక్కడికక్కడే పారవేయించడంతో పాటు తుప్పుపట్టిన ఫ్రీజర్లు, ఈగలతో నిండిన వంటగదిని పరిశీలించారు.

# జూలై 5న జూబ్లీహిల్స్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో జూలై 5 న జూబ్లీహిల్స్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాగంటి సునీత వెల్లడించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాగంటి సునీత మాట్లా డుతూ.. జూలై 5 న నిర్వహించనున్న కార్యకర్తల సమావేశానికి పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో సర్, పార్టీ సభ్యత్వ నమోదుపై చర్చిస్తామన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అందరం కలిసికట్టుగా పని చేస్తున్నామని.. పార్టీ శ్రేణుల మధ్య ఎలాంటి విభేదాలు లేవని మాగంటి సునీత స్పష్టం చేశారు.

# రిటైర్ అయినా తగ్గని గురి.. రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్

**హైదరాబాద్ :** శాంతిభద్రతను కాపాడడంలో నెంబర్ వన్ అధి కారి అనిపించుకుని.. తుపాకీ చేతబట్టి నేరగాళ్ల గుండెల్లో నిద్రపోయిన పోలీస్ ఆఫీసర్ అంజ రినీ కుమార్ గురించి అందరికీ తెలిసిందే. తెలంగాణ మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా పని చేసిన అంజనీ కుమార్.. ప్రస్తుతం పదవీ విరమణ పొందారు. అయిన ప్పటికీ క్రీడా మైదానంలో సరికొత్త రికార్డు సృష్టి ంచి అందరినీ ఆశ్చర్య పరిచారు. నగరంలోని గచ్చిబౌలి క్రీడా ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన షూటింగ్ పోటీల్లో ఆయన అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. యూనిఫామ్ విడిచినా తనలోని ప్రొఫెషనల్ షార్ప్ షూటర్ శైలి ఏమాత్రం తగ్గలేదని ఆయన ఈ విజ యంతో చాటిచెప్పారు. 25 మీటర్ల ఈవెంట్‌లో అద్భుత ప్రదర్శన. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఫైరింగ్ రేంజ్‌లో అత్యంత



ఉత్కంఠభరితంగా సాగిన ‘12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్’ పోటీల్లో అంజనీ కుమార్ పాల్గొన్నారు. రైఫిల్, పిస్తల్ కేటగిరీలలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఆయన 25 మీటర్ల పిస్తల్ షూటింగ్ ఈవెంట్‌లో పోటీపడ్డారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎంతోమంది నిపుణులైన షూటర్లు ఈ పోటీలో పాల్గొన్నప్పటికీ.. అంజనీ కుమార్ తన అపారమైన పోలీస్ శిక్షణ అనుభవాన్ని, మాన సిక ఏకాగ్రతను ఉపయోగించి టార్గెట్‌ను ఖచ్చితత్వంతో ఛేదించారు. అత్యధిక పాయిం ట్లతో ప్రత్యర్థులను వెనక్కినెట్టి అగ్రస్థానంలో నిలవడమే కాకుండా స్వర్ణ పతకాన్ని గెలు చుకుని అందరినీ ఆశ్చర్య పరిచారు. గట్టి పోటీ ఇచ్చిన రన్నరప్స్. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పోటీలలో మిగిలిన స్థానాల కోసం కూడా గట్టి పోటీ నడిచింది. అంజనీ కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా.. ఇదే కేటగిరీలో తీవ్రంగా శ్రమించిన ప్రముఖ షూటర్ షఫాత్ అలీ ఖాన్ తృటిలో అగ్రస్థానాన్ని చేజార్చుకుని రజత పతకాన్ని దక్కించుకుని రెండో స్థానంలో నిలిచారు. అలాగే మరో ప్రతిభావంతమైన సొంతం చేసుకున్నారు. విజేతలకు క్రీడా పతకాలను అందజేసి అభినందించారు. రిటైర్మెంట్ తర్వాత కూడా అంజనీ కుమార్ క్రీడల పట్ల చూపిస్తున్న ఆసక్తి, షూటింగ్‌లో ఆయనకు ఉన్న టాలెంట్.. అక్కడకు వచ్చిన యువ షూటర్లకు గొప్ప స్ఫూర్తిని ఇచ్చింది. విధి నిర్వహణలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ.. ప్రతి ఒక్కరూ ఒక అలవాటుగా లేదా అభిరుచిగా క్రీడలను కొనసాగించాలని, ఇది మానసిక ఉల్లా సంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తుందని క్రీడాకారులు, అధికారులు తెలిపారు.



# మహిళల టీ20 ప్రపంచకప్: ఆసీస్‌తో డూ ఆర్ డై మ్యాచ్.. టాస్ గెలిచిన భారత్

**మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో భారత్ కీలక మ్యాచ్**
**టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్**
**ఈ మ్యాచ్ గెలిస్తేనే టీమిండియాకు సెమీస్ బెర్తు**
**ఓటమి పాలైతే టోర్నీ నుంచి నేరుగా నిష్క్రమణ**

భారత జట్టులోకి క్రాంతి గౌడ్.. ఆస్ట్రేలియా జట్టులోకి ఫీబీ లిచ్‌ఫీల్డ్ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఆస్ట్రేలియాతో అత్యంత కీలకమైన చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆదివారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే టీమిండియా సెమీఫైనల్ ఆశలు సజీవంగా ఉంటాయి. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ గెలిచిన ఆస్ట్రేలియా, అద్భుతమైన నెట్ రన్‌రేట్‌తో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు సెమీస్ బెర్తు దాదాపు ఖరారైనట్లే. అయితే, హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. ఓటమి పాలైతే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి ఉంటుంది. కాగితంపై ఆస్ట్రేలియా ఫేవరెట్‌గా కనిపిస్తున్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఆ జట్టుపై భారత్‌కు మంచి రికార్డు ఉంది. గత ఏడాది వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌ను నాకౌట్ చేయడం, వారి గడ్డపైనే టీ20 సిరీస్ గెలవడం వంటి విజయాలు భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయి. టాస్ గెలిచిన అనంతరం భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ, “ఇది మాకు చాలా ముఖ్యమైన గేమ్. అందుకే స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. జట్టులో ఒక మార్పు చేశాం. నందిని శర్మ స్థానంలో క్రాంతి గౌడ్ తిరిగి జట్టులోకి వచ్చింది. ఈ పిచ్‌పై ఆమె రాణించగలదు“ అని తెలిపింది. మరోవైపు, ఆస్ట్రేలియా కెప్టెన్ సోఫీ మోలినెక్స్ మాట్లాడుతూ తాము కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నామని చెప్పింది. ఈ మ్యాచ్ కోసం భారత తుది జట్టులో క్రాంతి గౌడ్, ఆసీస్ జట్టులో ఫీబీ లిచ్‌ఫీల్డ్ చోటు దక్కించుకున్నారు.

# ఐర్లాండ్‌తో రెండో టీ20... తప్పక నెగ్గాల్సిన పోరులో టాస్ గెలిచిన భారత్

**బెల్ ఫాస్ట్‌లో భారత్-ఐర్లాండ్ రెండో టీ20**
**మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**
**సూర్యాన్ష్ షెడ్గే, ప్రిన్స్ యాదవ్ భారత జట్టులో అరంగేట్రం**
**ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ సమం చేయాలని చూస్తున్న టీమిండియా**
**ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి ఐర్లాండ్**

ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో కీలకమైన రెండో మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచింది. బెల్ ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలి మ్యాచ్‌లో అనూహ్యంగా ఓటమి పాలైన టీమిండియాకు, సిరీస్‌ను సమం చేయాలంటే ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. ఈ నేపథ్యంలో భారత జట్టు రెండు మార్పులతో బరిలోకి దిగుతోంది. యువ ఆటగాళ్లు సూర్యాన్ష్ షెడ్గే, ప్రిన్స్ యాదవ్‌లకు ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసే అవకాశం లభించింది. వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో వీరిని జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, తొలి మ్యాచ్‌లో గెలిచిన ఉత్సాహంలో ఉన్న ఐర్లాండ్ జట్టు ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. టాస్ గెలిచిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితుల కారణంగానే బౌలింగ్ ఎంచుకున్నట్లు తెలిపాడు. “ఎప్పుడైనా వర్షం పడే సూచనలు ఉన్నాయి. దానిని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాం. తొలి మ్యాచ్ మాకు ఒక చేదు అనుభవం. కానీ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఈరోజు తెలివైన క్రికెట్ ఆడతాం“ అని అయ్యర్ అన్నాడు. కొత్త ఆటగాళ్ల గురించి మాట్లాడుతూ, “సూర్యాన్ష్ షెడ్గే ఒక విధ్వంసకర బ్యాటర్. దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో బాగా రాణించాడు. ఇక ప్రిన్స్‌కు ఇది తొలి మ్యాచ్ కావడంతో అతనిపై ఒత్తిడి పెట్టాలనుకోవడం లేదు. అతను పరిస్థితులకు తగ్గట్టుగా రాణిస్తాడని నమ్మకం ఉంది“ అని వివరించాడు.

మరోవైపు, ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టకర్ మాట్లాడుతూ, తాము మొదట బ్యాటింగ్ చేయడమే మంచిదని భావిస్తున్నట్లు చెప్పాడు. “పిచ్‌ను త్వరగా అంచనా వేయాలనుకుంటున్నాం. గత మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుతంగా రాణించి భారత బ్యాటర్లను కట్టడి చేశారు. అదే స్ఫూర్తితో ఈ మ్యాచ్‌లో కూడా రాణిస్తాం“ అని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ ఆటగాడు హ్యారీ టెక్టర్ ఈ మ్యాచ్‌తో 100వ టీ20 ఆడుతుండటం విశేషం. కాగా, తొలి టీ20లో ఐర్లాండ్ 34 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది.

# ఫిఫా వరల్డ్ కప్: గ్రూప్ దశ ముగిసింది.. అసలు సిసలు సమరం ఇప్పుడే!



**ఫిఫా వరల్డ్ కప్ 2026లో నాకౌట్ పోరుకు రంగం సిద్ధం**

**ప్రపంచకప్ చరిత్రలో 19 గోల్స్‌తో అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా మెస్సీ రికార్డ్**

**ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో ఘనత**

**సంచలనం సృష్టించి నాకౌట్ చేరిన కేప్ వర్డె.. నిరాశగా వెనుదిరిగిన ఉరుగ్వే, టర్కీ**

**గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ, రొనాల్డో, ఎంబాపే, హాలాండ్ మధ్య తీవ్ర పోటీ**




ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా వీక్షిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ 2026లో గ్రూప్ దశ సమరం ముగిసింది. ఎన్నో మరపురాని క్షణాలు, రికార్డు బ్రేకింగ్ ప్రదర్శనలు, అనూహ్య ఫలితాలతో అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ ఇప్పుడు అసలు సిసలు పోరుకు సిద్ధమైంది. రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ దశకు రంగం సిద్ధమవడంతో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. ఈ టోర్నీ ఆరంభం నుంచి అందరి దృష్టి దిగ్గజ ఆటగాళ్లైన లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో, కిలియన్ ఎంబాపే, ఎర్లింగ్ హాలాండ్‌పైనే నిలిచింది. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ స్టార్లు మైదానంలో మ్యాజిక్ చేశారు. ముఖ్యంగా, తమ కెరీర్‌లో చివరి ప్రపంచకప్ ఆడుతున్నారని భావిస్తున్న మెస్సీ (39), రొనాల్డో (41) అద్భుత ప్రదర్శనలతో చరిత్రను తిరగరాశారు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన వరల్డ్ కప్ గోల్స్ సంఖ్యను 19కి పెంచుకుని, ఫిఫా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. మరోవైపు, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా నిలిచి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ఈ దిగ్గజాలకు పోటీగా యువతరం కూడా సత్తా చాటుతోంది. ఫ్రాన్స్ సంచలనం కిలియన్ ఎంబాపే తన ఖాతాలో మరో నాలుగు గోల్స్ వేసుకుని, మొత్తం 16 ప్రపంచకప్ గోల్స్‌తో రికార్డుల దిశగా దూసుకెళుతున్నాడు. తొలిసారి ప్రపంచకప్‌లో అడుగుపెట్టిన నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్, గ్రూప్ దశలోనే నాలుగు గోల్స్ సాధించి గోల్డెన్ బూట్ రేసులో తాను కూడా ఉన్నానని నిరూపించుకున్నాడు. దీంతో ఈ నలుగురి మధ్య గోల్డెన్ బూట్ కోసం జరిగే పోటీ టోర్నీకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వరల్డ్ కప్‌లో కొన్ని జట్లు సంచలనాలు సృష్టిస్తే, మరికొన్ని తీవ్రంగా నిరాశపరిచాయి. అంచనాలు లేకుండా బరిలోకి దిగిన కేప్ వెర్డే జట్టు, అద్భుతమైన డిఫెన్స్, అసాధారణమైన పోరాట పటిమతో బలమైన ప్రత్యర్థులను సైతం వెనక్కి నెట్టి నాకౌట్ దశకు చేరింది. గోల్ కీపర్ వోజిన్హా అద్భుత సేవింగ్‌లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు, ఫెడెరికో వాల్వర్డే, డార్విన్ నూనెజ్ వంటి స్టార్ ఆటగాళ్లతో బరిలోకి దిగిన ఉరుగ్వే, వరుసగా రెండోసారి గ్రూప్ దశలోనే ఇంటిముఖం పట్టింది.

# ఆగని మెస్సీ గోల్స్ వేట.. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో తొలి ఆటగాడిగా సరికొత్త రికార్డు!

**ఫిఫా వరల్డ్ కప్‌లో వరుసగా 7 మ్యాచ్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా మెస్సీ**

**జోర్డాన్‌పై ఫ్రీకిక్‌తో గోల్ చేసి ఈ అరుదైన రికార్డును నెలకొల్పిన సాకర్ స్టార్**

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన అద్భుతమైన కెరీర్‌లో మరో చారిత్రక మైలురాయిని అందుకున్నాడు. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా ఏడు మ్యాచ్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఆదివారం డల్లాస్ స్టేడియంలో జోర్డాన్‌తో జరిగిన ఫైనల్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్‌లో మెస్సీకి మొదట తుది జట్టులో చోటు దక్కలేదు. అయితే, ఆట 60వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఆట 80వ నిమిషంలో లభించిన ఫ్రీకిక్‌ను అద్భుతంగా గోల్‌గా మలిచాడు. దీంతో అర్జెంటీనా విజయాన్ని ఖాయం చేయడమే కాకుండా తన రికార్డుల జాబితాను మరింత పెంచుకున్నాడు. ఈ గోల్‌తో ప్రపంచకప్ టోర్నమెంట్లలో మెస్సీ మొత్తం గోల్స్ సంఖ్య 19కి చేరింది. తద్వారా ఆల్-టైమ్ రికార్డును మరింత మెరుగుపరుచుకున్నాడు. అంతేగాక ప్రస్తుత గోల్డెన్ బూట్ రేసులో కైలియన్ ఎంబాపే, ఉస్మాన్ డెంబెలె, వినిసియస్ జూనియర్, ఎర్లింగ్ హాలాండ్ వంటి స్టార్ ఆటగాళ్ల కంటే రెండు గోల్స్ ఆధిక్యంలో ఉన్నాడు. మెస్సీ గోల్స్ పరంపర 2022 ఖతార్ వరల్డ్ కప్‌లోని రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌తో ప్రారంభమైంది. ఆ తర్వాత నెదర్లాండ్స్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్, క్రొయేషియాతో సెమీఫైనల్‌లో పెనాల్టీల ద్వారా గోల్స్ చేశాడు. ఫ్రాన్స్‌తో జరిగిన ఫైనల్‌లోనూ పెనాల్టీతో పాటు అదనపు సమయంలో మరో గోల్ కొట్టాడు. ప్రస్తుత టోర్నీలో అల్జీరియాపై హ్యాట్రిక్, ఆస్ట్రియాపై డబుల్ గోల్స్‌తో ఈ పరంపరను కొనసాగించాడు. ఇది మెస్సీకి ఆరవ ఫిఫా వరల్డ్ కప్ (2006, 2010, 2014, 2018, 2022, 2026). ఆరు ప్రపంచకప్‌లలో పాల్గొన్న ఏకైక పురుష ఆటగాడిగా కూడా మెస్సీ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం నాకౌట్ రౌండ్లకు అర్జెంటీనా చేరుకోవడంతో మెస్సీ తన రికార్డులను మరింతగా పెంచుకునే అవకాశం ఉంది.



# రెండో టీ20: ప్రిన్స్ యాదవ్ మ్యాజిక్.. ఐర్లాండ్‌ను కట్టడి చేసిన భారత్



ఐర్లాండ్‌తో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో భారత అరంగేట్ర బౌలర్ ప్రిన్స్ యాదవ్ తన అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. కీలక సమయంలో మూడు వికెట్లు పడగొట్టి ఐర్లాండ్ పరుగుల వేగానికి కళ్లెం వేశాడు. అతనితో పాటు ఇతర బౌలర్లు కూడా రాణించడంతో, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్ లో నెగ్గాలంటే టీమిండియా 155 పరుగులు చేయాల్సి ఉంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ నిర్ణయం సరైనదేనని బౌలర్లు నిరూపించారు. ఆరంభంలోనే అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా ఐర్లాండ్ ఓపెనర్లను పెవిలియన్‌కు పంపారు. కేవలం 21 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి ఐర్లాండ్ కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన హ్యారీ టెక్టర్ (53 పరుగులు) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. మరోవైపు కెప్టెన్ లోర్కాన్ టకర్‌తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. అయితే, ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ప్రిన్స్ యాదవ్ విడదీశాడు. టకర్‌ను (15) ఔట్ చేసి భారత్‌కు కీలక బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత బెంజమిన్ కాలిట్జ్‌తో (37) కలిసి టెక్టర్ మరో ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 65 పరుగులు జోడించడంతో ఐర్లాండ్ స్కోరు ఊపందుకుంది. అయితే, శివమ్ దూబే ఒకే ఓవర్లో కాలిట్జ్, గారెత్ డెలానీలను ఔట్ చేసి ఐర్లాండ్‌ను కోలుకోలేని దెబ్బతీశాడు. చివరి ఓవర్లలో ప్రిన్స్ యాదవ్ మళ్లీ విజృంభించాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని ప్రమాదకరంగా కనిపిస్తున్న హ్యారీ టెక్టర్‌తో పాటు లియామ్ మెకార్తీని ఔట్ చేసి ఐర్లాండ్‌ను భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నాడు. కెరీర్ లో తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న ప్రిన్స్ యాదవ్ 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 22 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టడం విశేషం. అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబేలకు చెరో రెండు వికెట్లు దక్కాయి.

